
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manantionalistvoice.com epaper.manantionalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 179 | 27 బుధవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



# ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్,మే26నేషనలిస్ట్ వాయిస్**


ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు.

వివరాలు 2లో

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం

సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క



02

# శుద్ధి యురేనియం అప్పగించాల్సిందే

ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి



02

## యుద్ధ ప్రభావంతోనూ సరఫరాలో

# అంతరాయం

- యూరియా సరఫరాలో కేంద్రం విఫలం
- రైతులు పంట వ్యర్థాలను తగులబెట్టవద్దు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,మే26నేషనలిస్ట్ వాయిస్**

యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు ఆరోపించారు.

వివరాలు 2లో



# ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

- సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు
- భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

**హైదరాబాద్,మే26నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు.

వివరాలు 2లో



## మాట నిలబెట్టుకున్నా

# 100 రోజుల్లోనే నిధులు తీసుకొచ్చా

- కార్పొరేటర్లూ...గల్లా ఎగరేసుకుని అభివృద్ధి పనులు చేపట్టండి
- యూసీఎఫ్ నిధుల విడుదల చేసిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కట్టర్ లకు ధన్యవాదాలు
- సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజతలు
- యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించేందుకు తెరవెనుక చాలా కష్టపడ్డాం
- కష్టపడిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అధికారులకు అభినందనలు
- రాష్ట్రంలోనే కరీంనగర్ ను మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతాలి
- కరీంనగర్ శివారు ప్రాంతాల్లో చకచకా అభివృద్ధి పనులు కొనసాగిస్తాం
- పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటాం
- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులు వెచ్చించినం
- మరిన్ని నిధులు తీసుకొస్తా
- అందరిని కలుపుకుని అభివృద్ధి చేస్తా



10



# పాటిదార్ ధనాదన్ స్కోరు

33 బంతుల్లో 93 పరుగులు

254 పరుగులు చేసిన రాయల్ ఛాలెంజర్స్

**ధర్మశాల,మే26నేషనలిస్ట్ వాయిస్**

ఐపీఎల్ 2026 క్వాలిఫయర్-1లో భాగంగా మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ధర్మశాల వేదికగా జరుగుతోన్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసింది. ఆర్సీబీ బ్యాటర్లలో రజత్ పాటిదార్(33 బంతుల్లో 93 పరుగులు) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. రజత్ పాటిదార్ గుజరాత్ బౌలర్లను ఊచకోత కోశాడు.

వివరాలు 2లో

# దేశంలో అసహజ జనాభా మార్పు


ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు

హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,మే26నేషనలిస్ట్ వాయిస్**

అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.

వివరాలు 2లో



## స్కూళ్లు, ఆలయాలకు దూరంగా

# మద్యం షాపులు

- సబ్సిడీ క్యాంటిన్లలో 5లకే చేప్ష భోజనం
- ఆదేశాలు జారీ చేసిన్న సీఎం సువేందు

02

# నేడు ఢిల్లీకి తమిళనాడు సిఎం విజయ్

**చెన్నై,మే26నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బుధవారం ఢిల్లీ పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలిసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. బుధవారం ఉదయం సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సహా విజయ్ ఢిల్లీకి చేరుకోనున్నారు. అలాగే ఈ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఆయన కలవనున్నారు. విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక ఇదే తొలి పర్యటన కావడం గమనార్హం.

# పాలేరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

## - కొండవల కరుణాకర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 26**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు అన్న నందమూరి తారకరామారావు 103 వ జయంతిని ఈ నెల అనగా 28-5-2026 న పాలేరు నియోజకవర్గం లోని ప్రతి మండలం గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాము ఆరోజు జెండా ఆవిశ్కరణలు వారి విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆ మహనీయునికి నివాళులు అర్పించి ప్రజలకు వారు చేసిన సేవలను తెలియపరచాలని కోరుతూ వివిధ హోదాలలో వున్న నాయకులు ఈ కార్యక్రమాన్ని యవరి గ్రామాల్లో వారు నిర్వహించాలని మనవి కొండబాల కరుణాకర్ జిల్లా అడహాక్ కమిటి సభ్యులు తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గం 27,28 వ తారీఖుల్లో ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లోని సప్తపది ఫంక్షన్ హాల్ యందు పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యం లో మహానాడు జరుగును కావునా నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని మనవి

మొదటిపేజీ తరువాయి

# స్కూళ్లు, ఆలయాలకు దూరంగా మద్యం షాపులు

**కోల్‌కతా,మే26నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి మంగళవారంనాడు పలు సంక్షేమ, నియంత్రణ చర్యలను ప్రకటించారు. విద్యాసంస్థలు, ఆలయాలకు ఒక కిలోమీటర్ దూరంలోపు మద్యం దుకాణాలపై నిషేధం విధించారు. మహిళలకు ప్రతినెలా ఆర్థిక సాయం, రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీపై చేపలతో కూడిన భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సువేందు అధికారి వివరిస్తూ, స్కూళ్లు, కాలేజీలు, ఆలయాలకు కిలోమీటరు దూరంలోపు మద్యం దుకాణాలను అనుమతించమని చెప్పారు. అన్నపూర్ణ యోజన కింద అర్హులైన మహిళలకు రూ.3,000 ఆర్థికసాయం అందించనున్నామని, మే 27 నుంచి అప్లికేషన్లను సెక్రటేరియట్ నుంచి జారీ చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీతో క్యాంటిన్లు ఏర్పాటు చేయనున్నామని, రూ.5కే చేపలతో కూడిన భోజనం అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఇందుకోసం 400 క్యాంటిన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ నుంచి వేరుచేస్తూ ప్రత్యేక ఆయుష్ శాఖను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కాగా, నదియా, నార్త్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ముఖ్యమంత్రి మంగళవారంనాడు అధికారులతో సమీక్షా సమావేశం జరిపారు.

మొదటిపేజీ తరువాయి

# పాటిదార్ ధనాదన్ స్కోరు

కోహ్లీ (25 బంతుల్లో 43 పరుగులు), కృనాల్ పాండ్య(28 బంతుల్లో 43 పరుగులు) దేవ్‌దత్ పడిక్కల్ (19 బంతుల్లో 30 పరుగులు) రాణించారు. చివర్లో జితేశ్ శర్మ(5 బంతుల్లో 15 పరుగులు) దూకుడుగా ఆడాడు. ఇక గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రబాడా రెండు, జాసన్ హోల్డర్ చెరో రెండు వికెట్లు సాధించారు. ప్రసిద్ధ్ కృష్ణ ఒక వికెట్ పడగొట్టాడు. మొత్తంగా గుజరాత్ టైటాన్స్ ముందు ఆర్సీబీ 255 పరుగుల భారీ టా÷-గ్గ÷ట్‌ను నిర్దేశిరచింది. తొలి ఓవర్‌లో తొలి బంతికే ఫోర్‌తో వెంకటేశ్ అయ్యర్ ఖాతా తెరిచాడు. ఒకే ఓవర్‌లో మూడు ఫోర్లు బాదాడు. 1.6 ఓవర్‌లో రబాడ బౌలింగ్‌లో గిల్‌కు చిక్కి పెవిలియన్ బాట పట్టాడు. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను కొనసాగించాడు. 43 పరుగులు సాధించి.. ఐపీఎల్‌లో వరుసగా నాలుగు సీజన్లలో 600కుపైగా రన్స్ చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. కోహ్లీ (43), పాటిదార్ (30)లను హోల్డర్ ఒకే ఓవర్ (9వ)లో ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన కృనాల్, రజత్ పాటీదార్.. ఇద్దరూ దూకుడుగా ఆడారు. ముఖ్యంగా పాటీదార్.. సిక్సులు, ఫోర్లతో విధ్వంసం సృష్టించాడు. 13.3 ఓవర్‌లో క్యాచ్ అవుట్ నుంచి బయటపడ్డ అతడు.. మరింత వేగం పెంచాడు. 16వ ఓవర్‌లో రషీద్ ఖాన్ బౌలింగ్‌లో మూడు సిక్సులు బాదాడు. 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సిరాజ్ 19వ ఓవర్‌లో 21, ప్రసిద్ధ్ కృష్ణ 20వ ఓవర్‌లో 19 పరుగులు ఇచ్చారు.

# బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన సీపీ గౌష్ ఆలం - బక్రీద్ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

**జమ్మికుంట: నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరి షరీఫ్ దర్గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం మంగళవారం సందర్శించారు. దర్గాకు చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం, రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని దర్గా పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను సీపీ స్వయంగా పరిశీలించారు. పండుగ రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. దర్గా ప్రాంగణంలో ఉన్న సీసీ కెమెరాలను, వాటి పనితీరును నిశితంగా పరిశీలించిన ఆయన, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీపీ గౌష్ ఆలం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రామకృష్ణ వెంకట్ స్థానిక పోలీస్ అధికారులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# శుద్ధి యురేనియం అప్పగించాల్సిందే

## ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి

మొదటిపేజీ తరువాయి

**వాషింగ్టన్,మే26నేషనలిస్ట్ వాయిస్**

అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు. అధిక శుద్ధి చేసిన యురేనియం ద్వారా అణ్వాయుధాల తయారీ సాధ్యమవుతుందని, అందుకే దీనిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడేందుకు అవసరమైతే మరింత కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కూడా చెప్పారు . కాగా, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. తాము అణ్వాయుధం కోసం వెంపర్లాడడం లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఇరాన్ శుద్ధి చేసిన ఆ యురేనియాన్ని అమెరికాకు అప్పగించాలని లేకపోతే నాశనం చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. శుద్ధి చేసిన యురేనియంను నిర్వీర్యం చేసేందుకు అమెరికాకు అప్పగించాలి. లేకపోతే అటామిక్ ఎనర్జీ కమిషన్ లేక దాని సమానస్థాయి సంస్థ ఇరాన్‌తో సమన్వయం చేసుకొని.. ఒక ఆమోదయోగ్యమైన ప్రదేశంలో దానిని నాశనం చేయాలని ట్రంప్ రాసుకొచ్చారు. తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. 70కి పైగా హెజ్‌బొల్లా స్థావరాలను టా÷-గ్గ÷ట్ చేసింది. 10 కమాండ్ సెంటర్లు సహా ఆయుధ డిపోలను ధ్వంసం చేసినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది.

మొదటిపేజీ తరువాయి

# యుద్ధ ప్రభావంతోనూ సరఫరాలో అంతరాయం

యుద్ధ ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే కేంద్రాన్ని పలుమార్లు కోరినా సరఫరా సమస్య కొనసాగుతోందన్నారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని చెప్పారు. ఇకపోతే రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో యూరియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణంగా పడే వర్షాలు తగ్గే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు. అందువల్ల రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ రైతులకు భరోసా ఇచ్చే పంటగా మారుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపామన్నారు. ఉదేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు. 108 అంబులెన్స్‌లను 24 గంటలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. న్ఫెక్షన్ కంట్రోల్ ప్రోటోకాల్స్ కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులను ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్య రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**జమ్మికుంట: నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డును కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించిన ఆయన, స్థానిక అధికారులు మరియు మార్కెట్ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, తహశీల్దార్ (ఎమ్మార్వో) వెంకట్ రెడ్డి, జమ్మికుంట టౌన్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, వెంకట్ లతో కలిసి ధాన్యం కొనుగోళ్ల తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. మార్కెట్ యార్డుకు ధాన్యం తెచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని, ఇందుకోసం పోలీస్, రెవెన్యూ, మరియు పౌరసరఫరాల (సివిల్ సప్లైస్) అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా, కొనుగోళ్లు సజావుగా సాగేలా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణ, వెంకట్, ఇతర శాఖల అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

**హైదరాబాద్,మే 26 నేషనలిస్ట్ వాయిస్**

మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# దేశంలో అసహజ జనాభా మార్పు

ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్యం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళిని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాల న్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# యువకుడిపై కత్తులు, బీర్ సీసాలతో దాడి

## - ఆరుగురిపై కేసు నమోదు చేసిన మట్వాడా పోలీసులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 26 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

నగరంలోని హంటర్ రోడ్ జంక్షన్ సమీపంలో ఉన్న కార్తికేయ ఐరన్ హార్డ్‌వేర్ షాపు వద్ద ఓ యువకుడిపై దాడి చేసిన ఘటన చోటు కేసుకుంది. ఈ ఘటన ఈ నెల 24వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమ యంలో చోటుచేసుకుంది. ఇట్టి ఘటనపై బాధితుడు మంగళవారం మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాధితుడు బాతుల ఉత్తమ్ కిషోర్ (33), రామన్నపేటకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి తన స్నేహితులు అచ్చ సుమన్, ఇలబోయిన కృష్ణలతో కలిసి రోడ్డు పక్కన నిలబడి కుటుంబ విషయాలపై మాట్లాడుకుంటుండగా, పరిచయస్తులైన అబ్బు, సిద్దు, చందు అక్కడికి వచ్చి ఇక్కడ ఎందుకు ఉన్నారు అంటూ ప్రశ్నించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. కొద్ది సేపటి తర్వాత వారు సమీపంలోని వినయ్ ఇంటికి వెళ్లి, కత్తులు, కర్రలు తీసుకుని తిరిగి వచ్చారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. అబ్బు, సిద్దు, చందు, వినయ్‌లతో పాటు శివసాయి, పాల్సన్ కూడా చేరి దాడికి దిగారని తెలిపారు. ఈ క్రమంలో చందు కత్తితో దాడి చేయగా, దాన్ని అడ్డుకునే ప్రయత్నం లో ఉత్తమ్ కిషోర్ ఎడమ చేతి చివరి రెండు వేళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఘటన సమయంలో కిందపడిన కళ్లజోడును తీసుకునే ప్రయత్నంలో పాల్సన్ బీర్ సీసాతో తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించా రు సిద్దు కర్రతో కొట్టడంతో ఎడమ కాలికి గాయమైంద ని, శివసాయి, అబ్బు, వినయ్‌లు కూడా చేతులు, కాళ్లతో దాడి చేశారని పేర్కొన్నారు. గాయాల కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందాల్సి రావడం తో ఫిర్యాదు చేయడంలో ఆలస్యం జరిగిందని బాధితుడు తెలిపాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు.

# వంగపహాడ్ లో పేకాట స్థావరంపై దాడి

## - ఆరుగురు అదుపులోకి.. ఒకరు పరారీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 26 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు మంగళవారం దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పరారీలో ఉన్నట్లు హసన్‌పర్తి సీఐ మహేందర్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై గోవర్ధన్ సిబ్బందితో కలిసి గ్రామం లోని రజనీకాంత్ ఇంటి ఎదుట ఖాళీ ప్రదేశంలో తనిఖీలు నిర్వహించారు. అక్కడ పేకాట ఆడుతున్న వారిని గుర్తించి చంద్రకాంత్, తాళ్లపల్లి సురేష్, ముస్కు సురేష్, బోట్ల దివాకర్, ఉడుత రవి, మునుకుంట్ల నాగరాజును అదుపులోకి తీసుకున్నారు. ముస్కు రజనీకాంత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8,230 నగదు, 52 పేక ముక్కలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పరారీలో ఉన్న వ్యక్తిని త్వరలోనే పట్టు కుంటామని తెలిపారు. ప్రజలు అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట, గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, అక్రమ ఇసుక రవాణా, దొంగతనాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసుల కు తెలియజేయాలని సూచించారు.

# బైండ్ల రాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సోదరుడు..

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**

దేవరకద్ర మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బైండ్ల రాములు కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మంగళవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, సయ్యద్ ఫారుక్ అలీ, బాలరాజు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - పిఠాపురం నియోజవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్





**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 26 (నేషనలిస్ట్ వాయిస్)**

తెదేపా మహానాడు కార్యక్రమాన్ని పండుగ వాతావరణాన్ని తలపించేలా భారీ ఎత్తున నిర్వహించి విజయవంతం చేయాలని పిఠాపురం నియోజకవర్గ పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్ పార్టీ శ్రేణులకు సూచించారు. పిఠాపురం నియోజకవర్గ పరిశీలకులుగా తెదేపా అధిష్టానం గొర్రెల శ్రీధర్ ను నియమించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఆయన పిఠాపురంలోని తెదేపా కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. నాయకులు శ్రీధర్ కు స్వాగతం పలకడంతో పాటు ఘనంగా సత్కరించారు.

**తెదేపా శ్రేణులతో సమీక్ష**

పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో గొర్రెల శ్రీధర్ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 27, 28 తేదీల్లో పిఠాపురం నియోజవర్గంలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లు, పార్టీలో ఉన్న సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం తనకు ఏ బాధ్యతలు అప్పగించిన శిరసా వహిస్తూ వాటిని సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వివరించారు. ముందుగా గొర్రెల శ్రీధర్ పార్టీ కార్యాలయంలో ఉన్నటువంటి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

## - హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్

## - డ్రగ్స్ నిర్మూలనపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 26 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయా శాఖల అధికారు లు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యలను సమావేశంలో వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మత్తు పదార్థాల వల్ల వ్యక్తిగత జీవితాలు, కుటుంబాలు ఎలా దెబ్బ తింటాయో వివరించాలని సూచించారు. సమాజంలో మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పాఠశాల స్థాయిలో "ప్రహరి క్లబ్బులు" ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదకద్రవ్యా ల వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని



సూచించారు. ఈ సమా వేశంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, పరకాల ఆర్డీవో వెంకన్న, జిల్లా శిశు సంక్షేమ అధికారి విశ్వజ, ఎక్సైజ్ శాఖ సూపరిం టెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు నరసింహారావు, ప్రశాంత్ రెడ్డి, సతీష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు డీఎంహెచ్ఓ మదన్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జనసేనాని పవన్‌పై వ్యాఖ్యలు

## - ప్రొపెసర్ నాగేశ్వర రావు అరెస్ట్‌కు రంగం సిద్ధం

## - డిజిపి ఆనందంను కలిసి రక్షణ కల్పించాలన్న నాగేశ్వర్

**హైదరాబాద్,మే26 (నేషనలిస్ట్ వాయిస్)**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఆంధ్రా పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో నాగేశ్వర్ రావు ఇంటి వద్ద తెలంగాణ పోలీసులను మోహరించారు. ఈ నేపథ్యంలో నాగేశ్వర్ రావు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిశారు. తనకు భద్రత కల్పించాలని డీజీపీని కోరారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో అరెస్ట్ చేయాలంటే ఇక్కడి పోలీసుల అనుమతి ఉండాలని, లేకపోతే అది అక్రమ అరెస్టుగా పరిగణించాల్సి వస్తుందని విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు అరెస్టుకు అనుమతి ఇస్తారా లేక అరెస్టును అడ్డుకుంటారా అని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ అరెస్ట్ చేసేందుకు వస్తే హైకోర్టులో అరెస్ట్ కాన్సిల్ చేసేందుకు రిట్ పిటిషన్ దాఖలు చేసే ఆలోచనలో ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు ఉన్నట్లు సమాచారం.

# ఎసిబి వలలో మరో అవినీతి చేప

## పదివే లంచం తీసుకుంటుండగా సర్వేయర్ పట్టివేత

**జోగులాంబగద్వాల,**

**మే26 (నేషనలిస్ట్ వాయిస్)**

ఎసిబి వలలో మరో అవినీతి చేప చిక్కింది. భూముల సర్వే చేయడానికి ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటూ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల సర్వేయర్ బ్రహ్మయ్య అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. తన భూమిని సర్వే చేయాల్సిందిగా మండల సర్వేయర్ బ్రహ్మయ్యను బాధితుడు ఆశ్రయించగా రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో పక్కా వ్యూహం మేరకు పట్టుకున్నారు. నిందితుడి నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఆయనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని అధికారులు హెచ్చరించారు.

# ఓటర్ల జాబితానే ఎన్నిక ల్లో గెలుపుకు తొలి అడుగు

## - ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే మా బాధ్యత

## - బి ఎల్ ఎ లు, బి ఎల్ ఓ లతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలి

## - కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలి

## - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య






**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 26 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హన్మకొండ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ఎ) అవగాహన సదస్సులో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట రామిరెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య రూపొందించిన"బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్"ను ఆవిష్కరించి, బిఎల్ఎ లకు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు. ఈ సందర్భం గా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడు తూ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఓటరుతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకుంటూ ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలను ప్రజలకు చేర వేయడంలో బిఎల్ఎ లు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ాx= ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితు లు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి బిఎల్ఎ వద్ద తాజా ఓటర్ల జాబితా ఉండాలని, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపు లు, అనుమానాస్పద ఓట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బిఎల్ఎ లు, బిఎల్ఓ లతో కలిసి వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో మహానాడు

## టిడిపి పాలనా విజయాలు ప్రజలకు వివరిస్తాం

## ఎమ్మెల్యే బోంగా ఉమ వెల్లడి

**అమరావతి,మే 26 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్ర, దేశ పరిస్థితుల దృష్ట్యా ఈసారి మహానాడును అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. జూమ్ యాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1870 క్లస్టర్లలో ఒకేసారి ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక రికార్డుగా నిలవబోతోందని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'గత 23-24 నెలల పరిపాలనలో యువత కోసం మెగా డీఎస్సీ ద్వారా 17,000 నుంచి 18,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం'.. 'గ్రూప్ 4, ఎస్ఐ, 5 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. చదువు మధ్యలో ఆపేసిన వారికి.. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి బ్యాంకు సపోర్టుతో రుణాలు అందిస్తున్నాము. ఈసారి మహానాడు 'మహిళా శక్తి' థీమ్ మీద జరుగబోతోంది. దీని ముఖ్య ఉద్దేశం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే. డ్వాక్రా మహిళలకు ఎటువంటి హామీ లేకుండా 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాము'.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నాము. డ్రగ్స్ వాడకాన్ని వెంటనే గుర్తించేలా పోలీసులకు 'స్పాట్ అనాలసిస్' కిట్లను అందించాము. ఈసారి మహానాడులో రైతులకు, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు సంబంధించి ప్రత్యేక తీర్మానాలు చేయబోతున్నాము' అని తెలిపారు.

# టిడిపి కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు

## - ఈ మహానాడు గిన్నిస్ రికార్డు ఎక్కబోతోంది

## - టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా

**అమరావతి,మే26 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలుగుదేశం పార్టీ ఈసారి నిర్వహించే మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కబోతుందని ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడుతో అనుసంధానం కాబోతున్నారని పేర్కొన్నారు. మంగళవారంమంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. ఇప్పటివరకు 1851 క్లస్టర్లతో సాంకేతికంగా మ్యాపింగ్, అనుసంధానం పూర్తయిందని తెలిపారు. మిగతా 24 క్లస్టర్లలో నెట్ కవరేజ్ లేకపోవడంతో వారందరిని మండల కేంద్రాలకు తీసుకువచ్చి మహానాడులో పాల్గొనే విధంగా చేస్తున్నామని వివరించారు. మొత్తం 20 తీర్మానాలు రెండు రోజుల్లో పూర్తిచేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాలపై రెండు రోజుల్లో 65 నుంచి 80 మంది వరకు మాట్లాడుతారని చెప్పారు. మహిళలే కేంద్రంగా ఈసారి మహానాడు జరగనుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు వస్తాయని చెప్పారు. ఏపీలో అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డుపడటం, రాజధాని అమరావతి, పోలవరంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మాట్లాడతామని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలపై కూడా మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. మహానాడులో జగన్ అండ్ కో ప్రజా వ్యతిరేక చర్యలపై చర్చించడంతో పాటు తీర్మానం కూడా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ తీర్మానం కూడా ఉంటుందని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు జరుగుతుందని చెప్పుకొచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. సాంకేతికంగా కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అనుసంధానం చేశామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పిల్లలకు చిన్నప్పటి నుంచి సంస్కార సంప్రదాయాలు నేర్పించాలి

## - ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ధర్మజా గారణ ప్రముఖ్ లక్ష్మీకాంత్ రెడ్డి..

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**

పిల్లలకు చిన్నప్పటి నుంచి సంస్కార సాంప్రదాయాలు నేర్పించాలని ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ్ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న తపోవన్ పాఠశాలలో గత వారం రోజుల నుంచి నిర్వహించిన సంస్కార శాల కార్యక్రమం యొక్క ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రధాన వర్తగా ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటినుంచి సంస్కార సాంప్రదాయాలకు సంబంధించిన విషయాలను నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని కానీ నేటి తరం ఆ విషయాన్ని మర్చిపోయిందని అందులో భాగంగానే సంస్కార శాల కార్యక్రమం నిర్వహించి ఇందులో భాగంగా 75 మంది విద్యార్థులకు వారం రోజులపాటు యజ్ఞము శ్లోకాలు యోగ ఆటలు ధ్యానం వంటి సంస్కార బీజాలను నేర్పించడం జరిగింది అని పేర్కొన్నారు ఈ వారం రోజుల సంస్కారశాలకు మార్గదర్శకులుగా డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, ఉండడం జరిగింది. వత్స వైదిక ట్రస్ట్ మరియు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, ఈ సంస్కారశాలకు సంబంధించిన కార్యక్రమాలు దగ్గరుండి మరి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి, విద్యార్థులు ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





# తనను కొనడం మీ తరం కాదు

## డబ్బుకు అమ్ముడు పోయే వ్యక్తిని కాదు

## వైఎస్ అవినాశ్ రెడ్డికి బిటెక్ రవి సవాల్

**కడప,మే26 (నేషనలిస్ట్ వాయిస్)**

తనను కొనడం వైఎస్ అవినాష్ రెడ్డి వల్ల కాదు కదా.. ఆయన సోదరుడు వైఎస్ జగన్ వల్ల కూడా కాదని పులివెందుల టిడిపి ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. డబ్బు మీద వ్యామోహం, డబ్బు మీద కక్కుర్తి కానీ తనకు లేదని.. అది మీకు మాత్రమే ఉందంటూ వైఎస్ అవినాశ్ రెడ్డి సోదరులకు ఆయన చురకలంటించారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి సోమవారం బీటెక్ రవిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై మంగళవారం కడపలో బీటెక్ రవి స్పందించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి తీర్మానానికి మద్దతు ఇవ్వకుంటే రూ.15 కోట్లు ఇస్తామని చెప్పింది మీరు కదా? అని కడప ఎంపీని ఆయన సూటిగా ప్రశ్నించారు. తాను గతంలో విజయ సాయిరెడ్డిని కలిసి ఉంటే గత ఆరు సంవత్సరాలుగా మీరు ఎందుకు మౌనంగా ఉన్నారంటూ వారిని ఈ సందర్భంగా బీటెక్ రవి నిలదీశారు. 2014లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ అవినాష్ రెడ్డి తనను ఉల్లిమెళ్లలోని తన తోట వద్దకు పిలిపించి కసునూరు ఎంపీటీసీ అంశంపై ఎందుకు చర్చించారన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య అంశంలో హైకోర్టులో సీబీఐ కేసును విత్‌డ్రా చేయడానికి తనతోపాటు ఆదినారాయణ రెడ్డికి బ్లాంక్ చెక్ ఆఫర్ చేయడం నిజం కాదా? .. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని క్యాంపుల్లోని అసంతృప్తుల వివరాలను తమకు చెప్పింది మీరు కాదా? అంటూ వైఎస్ అవినాష్ రెడ్డికి ఈ సందర్భంగా బీటెక్ రవి ప్రశ్నలు సంధించారు. ÷ాజశేఖర రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత బీబీఎమ్‌కు వచ్చిన వర్క్‌ను రద్దు చేయించి.. తద్వారా రూ.15 కోట్ల కమిషన్ తీసుకుని ఇళ్లు కట్టుకున్నది మీరని బీటెక్ రవి కుండబద్దలు కొట్టారు. అలాంటి నువ్వు.. నాపై మాట్లాడేదంటూ అవినాశ్ రెడ్డిపై బీటెక్ రవి నిప్పులు చెరిగారు. అరటి రైతుల కడుపు కొట్టి కమిషన్‌లు తీసుకున్న నేపథ్యం మీదంటూ అవినాష్ రెడ్డి తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు.÷ఖఐ రాజేశ్వర్ రెడ్డి, గణకణపల్లి కృష్ణారెడ్డిలను అడిగితే మీ ఎర్రచందనం దొంగతనాల గురించి వివరిస్తా రన్నారు. మీ తాటాకు చప్పుడులకు తాను భయపడేది లేదంటూ అవినాష్ రెడ్డికి బీటెక్ రవి స్పష్టం చేశారు. ఉలిమెళ్ల తోటలో ఏం జరగలేదని చెబితే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటాననంటూ అవినాష్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇప్పటివరకు పుష్ప 1 మాత్రమే అయింది.. ఇంకా పుష్ప 2, పుష్ప 3 కూడా చూపిస్తామని అవినాష్ రెడ్డిని బీటెక్ రవి హెచ్చరించారు.

# లిక్కర్ కేసులో ఇడి దూకుడు

## - చెవిరెడ్డి భార్య పేరుతో అక్రమ లావాదేవీల గుర్తింపు

**అమరావతి,మే26 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన విచారణను తీవ్రతరం చేసింది. ఈ స్కాంలో అక్రమ నగదు చలామణి , హవాలా మార్గాల ద్వారా భారీగా నిధులు చేతులు మారాయనే ఆరోపణలపై ఈడీ దృష్టి సారించింది. ఇందులో భాగంగానే వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబానికి ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ఆధారంగా చెవిరెడ్డి భార్య, ఆయన కుమారుడు తాజాగా ఈడీ విచారణకు హాజరయ్యారు. మద్యం వ్యాపారాలు, లైసెన్సుల కేటాయింపుల వ్యవహారంలో చెవిరెడ్డి భార్య పేరిట భారీ ఎత్తున అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు సమాచారం. హవాలా మార్గాల ద్వారా కోట్ల రూపాయల మేర చేతులు మారినట్లు వస్తున్న ఆధారాలపై అధికారులు వీరిని విచారించారని తెలుస్తోంది. ఈ కుంభకోణంలో చెవిరెడ్డి భార్యతో పాటు ఆయన కుమారుడి పాత్రపై కూడా ఈడీ కీలక ఆధారాలు సేకరించిందని సమాచారం. ఈ కేసులో మరికొందరు రాజకీయ ప్రముఖులు, అధికారుల పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉండటంతో, తాజా ఈడీ విచారణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# మంత్రి జూపల్లి ఆదేశాలతో అన్‌లోడింగ్ సమస్య

## - మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**నాగర్ కర్నూల్,మే26 (నేషనలిస్ట్ వాయిస్)**

మంత్రి జూపల్లి ఆదేశాలకు భయపడి అధికారులు నాగర్ కర్నూల్ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తాడూర్ మండలం పరిధిలోని ఇంద్రకల్ గ్రామ శివారులోని మణికంఠ కాటన్ మిల్లు గోదాం దగ్గర మొక్కజొన్న, ధాన్యం బస్తాల లోడింగ్, అన్ లోడింగ్,పరిస్థితిని ఆయన తనిఖీ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న అన్‌లోడింగ్ సమస్యను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నేరుగా గోదాంకు వెళ్లి రైతుల ధాన్యాన్ని అన్‌లోడింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన మొక్కజొన్న ధాన్యం అన్‌లోడ్ చేయకుండా కేవలం మంత్రి జూపల్లి ఆదేశాలతో కొల్లాపూర్‌కు చెందిన దళారుల ధాన్యాన్ని అన్‌లోడ్ చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కొల్లాపూర్‌కు చెందిన 30 లారీల ధాన్యం అన్‌లోడ్ చేశారని ఆరోపించారు. ప్రభుత్వం దళారుల వ్యవస్థకు మద్దతిస్తుందని తెలిపారు. రైతుల పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల వివక్షత చూపితే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గోదాం వద్ద ఉన్న రైతులకు, డ్రైవర్స్‌కు స్వయంగా భోజనం తెప్పించి పెట్టారు. ఆయన వెంట పలువురు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన బోరాగం శ్రీనివాస్, కోళ్ల నాగేశ్వరరావు

**పోలవరం, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం రాజానగరంలోని మొగపర్తి సోంబాబు పొలంలో గల గెస్ట్ హౌస్‌తో పాటు, కొమ్ముగూడెం గ్రామంలోని క్లస్టర్ ఇంచార్జ్ యాండ్రప్రగడ శ్రీనివాసరావు నివాసంలో రేపు, ఎల్లుండి (మే 27, 28 తేదీలలో) ఈ మహానాడు కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో వారు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. మహానాడుకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్న తీరును, కార్యక్రమానికి విచ్చేసే ప్రతినిధుల వసతులను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి, విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు యాండ్రప్రగడ శ్రీనివాసరావు (క్లస్టర్ ఇంచార్జ్), సావిల సుభాష్ చంద్రబోస్ (ఐటీడీపి జిల్లా అధ్యక్షులు), మొగపర్తి పవన్ (తెలుగు యువత), మడకం కన్నపరాజు (యూనిట్ ఇంచార్జ్), మనెల్లి బాలు (జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్), వీరితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నల్లజర్ల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత సేన నాయకులు వినతిపత్రం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 26 (నేషనలిస్ట్ వాయిస్)**

నల్లజర్ల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత సేన నాయకులు మంగళవారం తాడేపల్లిగూడెం ఎస్బిఐ రీజనల్ మేనేజర్ ఫణి కొండలరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ నల్లజర్ల మండలం ఆవుపాడు గ్రామానికి చెందిన గందిపాము గంగరాజుకి పిఎంఈజి పథకంలో భాగంగా నిధులు విడుదల చేయకుండా లబ్దిదారుడిని 6 నెలల నుంచి నల్లజర్ల ఎస్బిఐ బ్రాంచ్ (రిలయన్స్ మార్ట్ ప్రక్కన గల) మేనేజర్ ఉద్దేశపూర్వకంగా మానసికంగా తీవ్ర ఇబ్బంది పెడుతున్నాడు. ఈ 6 నెలల కాలంలో లబ్దిదారుడిని 25 నుంచి 30 సార్లు తిప్పుకోవటంతో విసిగిపోయాడు. పీఎంఈజీపి పథకంలో భాగంగా నిధులు విడుదల చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ బ్రాంచ్ మేనేజర్ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అలక్ష్యం చూపుతూ లబ్దిదారుడు ఆర్థికంగా నష్టపోయే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి నల్లజర్ల ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ పై సమగ్ర దర్యాప్తు చేసి లబ్దిదారుడికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు చీలి మోహనరావు, తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు కిలాడి రవి తదితరులు పాల్గొన్నారు.



# ఒడిషాలో విషాదకర ఘటన

## సెప్టిక్ ట్యాంక్ కూలి ఆరుగురు కూలీల మృతి

**భువనేశ్వర్,మే 26 (నేషనలిస్ట్ వాయిస్)**

ఒడిశాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కళహండి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగిన ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. ఊపిరాడకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కళహండి జిల్లాలోని గౌడ కర్లాంకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో సెంట్రింగ్ తీయడానికి మేస్త్రి దిగాడు. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి సెంట్రింగ్ తీస్తున్న సమయంలో అది కూలిపోయింది. దీంతో మేస్త్రి అందులో చిక్కుకుపోయాడు. మేస్త్రిని కాపాడేందుకు మరో ఐదుగురు సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగారు. లోపలికి దిగిన ఆ ఐదుగురు కూడా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. గ్రామస్థులు వెంటనే స్పందించి మొత్తం ఆరుగురిని వెలికి తీశారు. హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తరలించే సమయానికే వారు ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. చనిపోయిన వారిలో ముగ్గురు మేస్త్రిలు, ఒక కార్మికుడు, ఇంటి యజమాని, అతడి కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

# ఈ నెల మే 27, 28 తేదీలలో టీ.నరసాపురంలో 'మహానాడు' పండుగ భారీగా తరలిరావాలని టీడీపీ పిలుపు!

## - టీడీపీ శ్రేణుల్లో జోష్.. టీ.నరసాపురంలో రెండు రోజుల పాటు క్లస్టర్ మహానాడు

## - రెండు వేదికలు.. రెట్టింపు ఉత్సాహం









**టి. నరసాపురం, మే 26:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా టి. నరసాపురం మండల కేంద్రంలో ఈ నెల మే 27, 28 తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక 'మహానాడు' కార్యక్రమాన్ని క్లస్టర్ స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు టీడీపీ మండల కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి, పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు ఈ ఏర్పాట్లు చేసినట్లు పార్టీ ప్రతినిధులు పేర్కొన్నారు.

మండల కేంద్రంలోని ఎస్.ఎస్. కల్యాణ మండపం మరియు శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు రెండు రోజుల పాటు ఈ మహానాడు కార్యక్రమాలు క్లస్టర్ స్థాయిలో జరుగుతాయని నిర్వాహకులు వెల్లడించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయ వంతం చేయాలని నాయకులు కోరారు. మండల, గ్రామ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, సొసైటీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ అనుబంధ విభాగాల పదవుల్లో ఉన్న నాయకులు, కేఎస్ఎస్ ప్రతి నిధులు, బూత్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ ఈ మహా నాడుకు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. అలాగే ఆహ్వానించువారు. .నాయుడు రామకృష్ణరావు గౌడ్ (టీడీపీ మండల అధ్యక్షులు), వెలిది నాగబాబు (టీడీపీ ప్రధాన కార్యదర్శి), దవులూరి సూర్యనారాయణ (టీడీపీ ఉపాధ్యక్షులు),కాల్నిడి వాసు (శ్రీనివాస్) (తెలుగు యువత అధ్యక్షులు), జోనుబోయిన సొంబాబు, బచ్చల వెంకటేశ్వరరావు (క్లస్టర్ ఇంచార్జ్).

# కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో బాపట్ల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## - బీఎస్పీ బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ గుదే రాజారావు

**బాపట్ల : మే 26 (నేషనలిస్ట్ వాయిస్)**



కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో బాపట్ల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని బహుజన సమాజ్ పార్టీ ( బీఎస్పీ )బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ గుదే రాజారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.....కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలకు తెలియాజేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గత రెండు సంవత్సరాలలో బాపట్ల నియోజకవర్గానికి తీసుకువచ్చిన అభివృద్ధి నిధులు,ఖర్చు చేసిన నిధులు,చేపట్టిన అభివృద్ధి పనులు,ఇంకా పెండింగ్ లో ఉన్న పనులపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఎంత? వాటిలో ఎంత మొత్తాన్ని ఖర్చు చేశారు? ఎన్ని కాలనీలలో రోడ్లు,డ్రైనేజీలు,తాగునీటి సదుపాయాలు,పేదలకు గృహాలు,విద్యా మరియు ఉపాధి కార్యక్రమాలు అమలు చేశారు? అనే అంశాలపై పూర్తి వివరాలు నియోజకవర్గ ప్రజలకు వెల్లడించాలని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు,మహిళా సంక్షేమం,రైతులకు అందించిన సహాయం,పేద ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలపై కూడా స్పష్టమైన నివేదిక విడుదల చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారీతనం అత్యంత ముఖ్యమైనదని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు,వాటి అమలు స్థితి,ప్రజా ధనం వినియోగం వంటి అంశాలను ప్రజలకు తెలుసుకునే హక్కు ఉందని చెప్పారు. అందువల్ల బాపట్ల నియోజకవర్గ ప్రజల ముందు పూర్తి పారదర్శకతతో శ్వేతపత్రం విడుదల చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున కోరుతున్నామని గుదే రాజారావు అన్నారు.

# జనసేన క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ:

## - అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.4.85 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**వేలేరుపాడు, మే 26: (నేషనలిస్ట్ వాయిస్)**



అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ఒక పేద కుటుంబానికి జనసేన పార్టీ ప్రభుత్వం అండగా నిలిచింది. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము-1 (ఎస్సీ కాలనీ) గ్రామానికి చెందిన గడ్డం శిరీష అనే మహిళ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించాల్సి ఉండటంతో, అంత పెద్ద మొత్తంలో ఖర్చు భరించే శక్తి లేక కుటుంబ సభ్యులు స్థానిక పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజును ఆశ్రయించారు. బాధితురాలి పరిస్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలోనే మంజూరైన రూ. 4,85,550 విలువ గల లెటర్ ఆఫ్ క్రెడిట్ చెక్కును వేలేరుపాడులోని జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం బాధితురాలి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ:"కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. నిరుపేదలు వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా త్వరితగతిన ఈ నిధులను మంజూరు చేయించడం జరిగింది. బాధితురాలికి మెరుగైన వైద్యం అంది, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం." అని తెలిపారు. తమకు అత్యంత క్లిష్టసమయంలో ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించి, అండగా నిలిచిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి మరియు జనసేన పార్టీ నాయకులకు బాధితురాలి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలు: వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి - వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు

## - ఎండలతో తస్మాత్ జాగ్రత్త! ప్రాణాలు రక్షించుకునే చిట్కాలు చెప్పిన డాక్టర్ ఆంజనేయులు

**బొర్రంపాలెం (టీ. నర్సాపురం):మే 26 (నేషనలిస్ట్ వాయిస్)**

ప్రస్తుతం భానుడి భగభగలకు ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలంతా వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం బొర్రంపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మునుపెన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్నం వేళల్లో ప్రజలు బయటకు రాకపోవడమే మంచిదని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**వైద్యుల సూచనలు.. జాగ్రత్తలు:**

ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి: రోజుకు కనీసం 4 నుండి 5 లీటర్ల మంచి నీటిని తాగాలి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ ద్రావణం వంటి ద్రవపదార్థాలను అలాగే నీళ్లలో నానబెట్టిన సబ్జా గింజలను నిమ్మరసంలో గానీ, మజ్జిగలో తీసుకోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉంటుంది.

**దుస్తుల ఎంపిక :**

బయటకు వెళ్లేటప్పుడు కాటన్ (నూలు) దుస్తులను ధరించాలి.కళ్లద్దాలు అలాగే తలకు టోపీ లేదా రుమాలు చుట్టుకోవాలి. గొడుగు తప్పనిసరిగా వాడాలి.

**లక్షణాలు ఇవే :**

విపరీతమైన తలనొప్పి, అలసట, మైకం రావడం, వాంతులు కావడం, శరీరం వేడెక్కడం వంటివి వడదెబ్బ లక్షణాలు.

**తక్షణ ఉపశమనం :**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ పట్టునకు చేర్చి, తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి. పరిస్థితి తీవ్రంగా ఉంటే ఆలస్యం చేయకుండా తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని డాక్టర్ ఆంజనేయులు స్పష్టం చేశారు.

**మరికొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు:**

ఆహార నియమాలు: ఎండకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. కాబట్టి నిల్వ ఉంచిన,మసాలాలు నాన్-వెజ్, ఫ్రైలు, అలాగే ఎక్కువ మసాలాలు ఉన్న ఆహారాన్ని తగ్గించండి. ఇవి శరీరంలో వేడిని మరింత పెంచుతాయి. సులభంగా జీర్ణమయ్యే తాజా ఆహారాన్ని, నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయలు, కీరదోస, బొప్పాయి, కర్బూజ వంటి పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి.

**ఉదయం, సాయంత్రమే పనులు :**

వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, బయట తిరిగే వ్యాపారస్తులు తమ పనులను ఉదయం పది గంటల లోపు లేదా సాయంత్రం నాలుగు గంటల తర్వాత ముగించుకునేలా ప్లాన్ చేసుకోవడం ఉత్తమం.

**ఖాళీ కడుపుతో వెళ్లొద్దు :**

ఎండలో బయటకు వెళ్లేవారు ఖాళీ కడుపుతో అస్సలు వెళ్లకూడదు. ఏదోకటి తిని, తగినన్ని నీళ్లు తాగిన తర్వాతే ప్రయాణాలు ప్రారంభించాలి.



**మద్యపానానికి దూరంగా ఉండాలి:**

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మద్యం, కూల్ డ్రింక్స్, కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో నీటి శాతం వేగంగా తగ్గిపోతుంది. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి.

"ప్రజల ఆరోగ్యం కోసమే ప్రభుత్వం ఈ సూచనలు చేస్తోంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ జాగ్రత్తలు పాటించి, ఎండల తీవ్రత నుండి తమను తాము కాపాడుకోవాలి" అని డాక్టర్ ఆంజనేయులు కోరారు.

# రాజ పోతేపల్లి ఉపాధి హామీ అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి: వ్యవసాయ కార్మిక సంఘం

**టి. నర్సాపురం, మే 26:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం రాజ పోతేపల్లి గ్రామంలోని గంగమ్మ కుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి, సమగ్ర విచారణ జరిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం ఉపాధి హామీ పని ప్రదేశాల పర్యటనలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగమ్మ కుంటను సందర్శించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు గూడెల్లి వెంకట్రావు విలేకరులతో మాట్లాడుతూ 2025 జీవిరాంజి ఉపాధి హామీ పథకాన్ని తక్షణమే రద్దు చేసి, దేశవ్యాప్తంగా చారిత్రాత్మకమైన 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశాలలో కూలీల కోసం టెంట్లు, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి కనీస సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని . ప్రస్తుతం ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా ఉపాధి హామీ పనుల్లో ప్రవేశపెట్టిన రెండు ఫోటోల (టూ-టైమ్ అటెండెన్స్) విధానాన్ని వెంటనే రద్దు చేయాలని . ఇది కూలీలను వేధించడమేనని ఆయన మండిపడ్డారు. "2005 ఉపాధి హామీ చట్టంలో కల్పించిన అన్ని హక్కులను, ప్రయోజనాలను కూలీలకు వర్తింపజేయాలి. రాజ పోతేపల్లిలో జరిగిన ఉపాధి హామీ నిధుల అవకతవకలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం."అని గూడెల్లి వెంకట్రావు, ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు అన్నారు. ఈ పర్యటనలో వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక నాయకులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహానాడుకు తరలిరండి పోలవరం టీడీపీ పిలుపు

## - ఈ నెల 27, 28 తేదీల్లో ఘనంగా నిర్వహణ






**పోలవరం, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' కార్యక్రమానికి పోలవరం మండలంలోని పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ) పిలుపునిచ్చారు. ఈ నెల 27, 28 తేదీల్లో పోలవరం మండల కేంద్రంలోని ఎస్ఎస్ఎస్ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ మహానాడును అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేసినట్లు వివరించారు. ఎస్ఎస్-ఎస్ కళ్యాణ మండపం, పోలవరం. తేదీలు: ఈ నెల మే 27 మరియు 28 (రెండు రోజుల పాటు) మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా హాజరై తమ పేరును నమోదు చేసుకోవాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. "మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ మహానాడు వేదిక కానుంది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి మీ రాకతో ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేయాలి."అని నిర్వాహక కమిటీ వారు తెలిపారు ఈ మేరకు మహానాడు ఘన ఆహ్వాన పత్రికను పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఆకుల కొండబాబు (రాజా), కో-క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుబ్బ రాంబాబులు సంయుక్తంగా విడుదల చేస్తూ, కార్యక్రమ విజయవంతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక, 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా బసవయపల్లి గ్రామంలో మంగళవారం ప్రైమరీ స్కూల్ మండల స్థాయి మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో, మండల విద్యాధికారి పి. బలరాం మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలనిఆయన సూచించారు. బాలురకు 21 సంవత్సరాలు బాలికలకు 18 సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు వివాహాలు చేయరాదని మండల విద్యాధికారి తెలిపారు. చిన్న వయస్సులో వివాహాలను చేయడం ద్వారా శారీరకంగాను, మానసికంగాను ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. మరియు ఐసీడీస్ సూపర్వైజర్ గీత మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా ఎదురయ్యే సమస్యలపై ఆమె అవగాహన కల్పించారు. మరియు అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్రియ, ఖా జా మొయినుద్దీన్ మరియు ఐసీపీస్ టీం, సఖి టీం, షీ టీం, ఎన్జీవో లు, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులతల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# ఈనెల 30, 31న వెంకటగిరిలో రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు..

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**

నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్లమండల పరిధిలో వెంకటగిరి గ్రామంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ఈనెల 30, 31న జరుగుతాయని గ్రామస్తులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామలింగేశ్వర స్వామి ఆలయంలో తీర్థావళి, అఖండ భజన, రుద్రాభిషేకం, ఉత్సవ ఊరేగింపు, అలాగే అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామస్తులు ఒక ప్రకటనలోకోరారు.



# జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాపాలన ప్రభుత్వం వచ్చేనెల 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అమలు చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.ఆయన మంగళవారం నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది అని ఆయన తెలిపారు. జూన్ 2 నుంచి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ అందించనుంది అని ఆయన తెలిపారు.కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఆదుకునే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసాగా నిలుస్తూ వారి భవిష్యత్తుకు రక్షణగా ప్రజా ప్రభుత్వం ముందుకు వస్తోంది అని ఆయన అన్నారు.సంక్షేమం అంటే కేవలం పథకాలు ప్రకటించడం కాదు ప్రజల కష్టకాలంలో వారికి అండగా నిలబడటమే నిజమైన పాలన అని ప్రజా ప్రభుత్వం నమ్ముతోంది అని ఆయన తెలిపారు.ప్రతి కుటుంబానికి భరోసా ప్రతి ఇంటికి రక్షణ అదే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అని ఆయన అన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలి

## - డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణరావు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 26 (నేషనలిస్ట్ వాయిస్)**



ఎస్సీ కార్పొరేషన్ రుణాలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.లక్ష్మణరావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వేలాది మంది దళిత యువత స్వయం ఉపాధి కోసం ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకుని ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, వాటిని త్వరితగతిన విడుదల చేసి దళిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని చెబుతున్న మాటలను నిలబెట్టుకుని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు

## - కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు

**పోలవరం, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఆమె భర్త, కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. తిరుమల క్షేత్రానికి చేరుకున్న జగదీశ్వరి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు వీఐపీ విరామ దర్శనంలో స్వామివారిని సందర్శించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి వేదాశీర్వచనం పలకగా, ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం కొవ్వాసు జగదీశ్వరి దంపతులు మీడియాతో మాట్లాడుతూ... ఏడుకొండల స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగం మరింత అభివృద్ధి చెందేలా, క్రీడాకారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు స్వామివారి ఆశీస్సులు కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. స్వామివారి దర్శనం ముగించుకున్న అనంతరం, జగదీశ్వరి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాల్లో కొంతసమయం గడిపారు.



# బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి-ఎస్పై శివానందం





**చిన్న శంకరంపేట మే 26,( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి )**

చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం రైతు వేదికలో మంగళవారం బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలపై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివానందం మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహాలను బాల్య వివాహాల వల్ల అనేకమైన ఇబ్బందులకు గురి కావలి వస్తుందన్నారు ఆడపిల్లలు చదువుకోవాల్సిన వయసులో పెళ్లిళ్లు చేయడం నేరమని అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు అనే విషయంపై నిఘ ఉంచాలన్నారు న్యావధి బాల నరసింహులు చట్టాలపై అవగాహన కల్పించారు అనంతరం బాల్య వివాహాలను జరిపించమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మాలతి సర్పంచ్ చిలుక నాగరాజ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ విజన్ ఎన్జీవో యాదగిరి ఉపసర్పంచ్ మల్లేశం అంగన్వాడి టీచర్ వార్డ్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రీ మెచ్యూర్డ్ బేబీ వైద్య ఖర్చుల కోసం రూ.14.18 లక్షల ఎల్ ఓసి

## అందజేసిన ఎమ్మెల్యే.. మానవత్వం చాటుకున్న ప్రజాప్రతినిధి!

**లింగపాలెం మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

పురిట్లోనే అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న ఓ పసికందు ప్రాణాలను కాపాడేందుకు చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మానవత్వంతో స్పందించారు. రూ.14,18,750 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయించి ఆ పేద కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం అయ్యప్పరాజుగూడెం గ్రామానికి చెందిన తాడేపల్లి జయరాజు, రత్నావతి దంపతులకు ఇటీవల ఒక ప్రీ మెచ్యూర్డ్ బేబీ (నెలలు నిండకుండానే శిశువు) జన్మించింది. అయితే, ఆ పాప ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చారు. ఆ పసికందు ప్రాణాలు దక్కాలంటే దాదాపు 45 రోజుల పాటు ఇన్సెంటివ్ కేర్‌లో ఉంచి ప్రత్యేక వైద్యం అందించాలని, అందుకు సుమారు రూ.14,18,750 ఖర్చవుతుందని ఆసుపత్రి యాజమాన్యం స్పష్టం చేసింది. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ మధ్యతరగతి దంపతులకు అంత పెద్ద మొత్తం భారం కావడంతో ఏం చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు. ఆ కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన ఆయన, మానవతా దృక్పథంతో ముందడుగు వేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్య ఖర్చుల భారం తగ్గించేలా అత్యంత వేగంగా స్పందించి, రూ.14,18,750 విలువైన ఎల్‌ఓసి లెటర్‌ను బాధిత కుటుంబానికి అందజేశారు. ఆసుపత్రిలోనే నేరుగా నగదు చెల్లింపులు జరిగేలా ఏర్పాట్లు చేసి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు. "మా బిడ్డను బ్రతికించుకోవడానికి అంత డబ్బు పెట్టే స్తోమత మాకు లేదు. అలాంటి సమయంలో దేవుడిలా వచ్చి మాకు ఎల్‌ఓసి లెటర్ ఇప్పించిన ఎమ్మెల్యే కి జీవితాంతం రుణపడి ఉంటాం." అని పాప తండ్రి జయరాజు భావోద్వేగానికి లో నయ్యారు. సమయస్ఫూర్తితో స్పందించి, పసికందు ప్రాణాలు కాపాడేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యేపై నియోజకవర్గ ప్రజలు మరియు పలువురు ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్ ఆర్ ఆర్ కేంద్రం ప్రారంభం..

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 చొరవతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్ , రేస్ , రిసైకిల్ ) సెంటర్" మరియు "వర్మీ కంపోస్ట్ విక్రయ కేంద్రాన్ని" మంగళవారం మున్సిపల్ మేయర్ గుమ్ముల మమత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.సురేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. నగరంలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టడానికి మరియు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఈ ఆర్ ఆర్ ఆ ర్ సెంటర్ ఎంతో అవసరం అని ఆమె పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాత ప్లాస్టిక్ సీసాలు, పేపర్లు, కార్డ్‌బోర్డులు, ఇనుప వస్తువులను ఇక్కడ ఇచ్చి నిర్ణీత ధరల పట్టిక ప్రకారం నగదు పొందవచ్చని (బయ్ బిఎసికె స్కీం ), అలాగే సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఇక్కడి వర్మీ కంపోస్ట్ యూనిట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మన మహబూబ్‌నగర్ నగరాన్ని మరింత స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. నాయకులు అధికారులు పాల్గొన్నారు.





# మానవత్వానికి మతం లేదు, సేవకు రాజకీయం లేదు బీజేపీ మైనారిటీ నేత షేక్ సైదా

## - అనాథ యువతి పెళ్లికి రూ. 10,000 ఆర్థిక సాయం అందజేత

## - దాతలను సమకూర్చి అండగా నిలిచిన బీజేపీ రాష్ట్ర నాయకుడు





**నందిగామ, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

మానవత్వానికి మతం ఉండదని, సేవకు రాజకీయ రంగు పులమలేమని ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణ బీజేపీ మైనారిటీ రాష్ట్ర నాయకుడు షేక్ సైదా మరోసారి నిరూపించారు. తల్లిదండ్రులు లేని ఓ అనాథ యువతి వివాహానికి ఆయన పెద్ద దిక్కుగా నిలిచి, ఆర్థిక సాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. మధిర గ్రామానికి చెందిన షేక్ గౌసియా అనే యువతికి తల్లిదండ్రులు లేరు. ఇటీవల ఆమెకు వివాహం నిశ్చయమవగా, పెళ్లి ఖర్చులకు డబ్బుల్లేక ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న షేక్ సైదా తక్షణమే స్పందించారు. గౌసియా వివాహానికి అండగా నిలవాలని సంకల్పించి, తన వంతు ప్రయత్నంగా పలువురు దాతల నుంచి విరాళాలు సేకరించారు. కేవలం కొద్ది రోజుల్లోనే దాతల సహకారంతో రూ. 10,000 నగదును సమీకరించి, మంగళవారం నాడు గౌసియాకు అందజేశారు. "గౌసియాకు తల్లిదండ్రులు లేని లోటు ఉన్నా, సమాజం ఆమెకు అండగా నిలవాలి. పెళ్లి వంటి శుభకార్యం వేళ ఎవరూ ఒంటరిగా మిగిలిపోకూడదు. అందుకే దాతల సహకారంతో ఈ చిన్న సహాయాన్ని అందించగలిగాం."అని షేక్ సైదా, బీజేపీ మైనారిటీ రాష్ట్ర నాయకుడు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షేక్ సైదా మాట్లాడుతూ.. సమాజ సేవ తనకు కొత్తేమీ కాదని స్పష్టం చేశారు. గతంలోనూ ఎంతో మంది పేద విద్యార్థులకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించానని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఎందరో దాతల నుంచి విరాళాలు సేకరించి, వాటిని అర్హులైన నిజమైన లబ్ధిదారులకు చేరవేశానని తెలిపారు. అలాగే రాజకీయ హోదాల కంటే తోటివారికి సహాయపడే మానవత్వమే మిన్న అని ఈ ఘటన ద్వారా ఆయన నిరూపించారు. ఒక అనాథ యువతి పెళ్లికి అండగా నిలిచిన షేక్ సైదా సేవా గుణాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ఆర్థిక సాయం అందుకున్న సమయంలో గౌసియా ముఖంలో వెరిసిన చిరునవ్వే, తన సేవకు దక్కిన నిజమైన గుర్తింపు అని సైదా సంతోషం వ్యక్తం చేశారు.

# దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

## - డిజిపిని కలిసి కోరినట్లు నాగేశ్వర్ వెల్లడి

**హైదరాబాద్,మే26 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ కలిశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో తనపై చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఏపీ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని ప్రొఫెసర్ నాగేశ్వర్ స్పష్టం చేశారు. ఇటీవల ఓ టీవీ ఛానెల్‌లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ఏపీలో పలు చోట్ల కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో నాగేశ్వర్‌ను అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు తెలంగాణకు చేరుకున్నారంటూ ప్రచారం జరిగింది. దాన్ని ఏపీ ప్రభుత్వం ఖండించింది. ఇదంతా అసత్య ప్రచారమని స్పష్టం చేసింది.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం...

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మహిళ సంక్షేమ వారోత్సవాలలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై డిసిపి భాస్కర్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మంచిర్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు జరపడం చట్ట విరుద్ధమని తెలిపారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత సమాజంలో అవగాహన పెంపొందించి బాల్య వివాహాలను అరికట్టేందుకు బాధ్యతగా వ్యవహరించాలని, బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం



అవసరమని తెలిపారు. బాల్య వివాహాల దుష్ప్రభావాలు, చట్టపరమైన, నివారణ చర్యలపై రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఎసిపిలు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 26**

పరిగి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో నూతన డిజిటల్ ఎక్స్‌రే యూనిట్‌ను పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ ద్వారా రోగులకు వేగవంతమైన మరియు నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా 27 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక వసతి సౌకర్యాలతో నిర్మిస్తున్న 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అత్యవసర చికిత్స, డయాలసిస్‌తో పాటు ఆధునిక వైద్య సేవలను పేద ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ ఆస్పత్రిని అత్యున్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గారు తెలిపారు. అనంతరం100 పడగల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నర్స్ స్వర్ణలత పై కఠిన చర్య తీసుకోవాలి....

## ఆర్డిఓ కి వినతి పత్రం అందించిన సిపిఐ బంటు

**మిర్యాలగూడ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిది . మే 26.**

గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన వారు శానిటైజర్ కూలీలుగా జీవనం గడుపుతున్న వారిపై నర్సు స్వర్ణలత అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టడం తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటైజర్ కూలీలను ఇబ్బందులు పెడుతున్న నర్సుపై ఆర్డీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ వర్కర్స్ గా గత 30 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల కులాలకు సంబంధించిన వారు వెయ్యి రూపాయల జీతం నుండి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వారు ఇప్పటికీ కనీస వేతనం లేకున్నా రోజుకు 300 రూపాయలు కూలి పడిన హాస్పిటల్లో పనిచేస్తూ శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కనీసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కులాలను అని చూడకుండా గత మూడు నెలల నుండి నర్సుగా పనిచేస్తున్నటువంటి స్వర్ణలత శానిటేషన్ వర్కర్ల మీద సూపర్వైజర్ అంటూ వర్కర్ ను బాగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయాన్ని మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ రంగయ్య దృష్టికి తీసుకెళ్తే ఆమె చెప్పిందే వినాలి ఇష్టముంటే పని చేయండి లేకపోతే వెళ్లిపోండి అని అన్నారని తెలిపారు. నేను డి సి ఎస్ హెచ్ నాకు బాగా తెలుసు నన్ను ఎవరు ఏం చేయలేరు మీ ఇష్టం ఉంటే పని చేయండి లేకుంటే వెళ్లిపోండి అని ఆమె తన నోటికి వచ్చిన బూతులు అంటున్నారని అన్నారు. వర్కర్లు సెలవులు అడిగితే నా ఇష్టం వచ్చినప్పుడు ఇస్తాను మీ ఇష్టం వచ్చినప్పుడు అడగవద్దు అని బెదిరిస్తు గత నెలలో పదిమంది వర్కర్ల దగ్గర జీతాలు కూడా నెలకు ఇవ్వకుండా ఒక్కొక్కరి దగ్గర 1000 రూపాయలు నుండి 1500 రూపాయలు జీతాలు తగ్గించి ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ



సమయానికి ఇస్తున్న ఆమె కావాలని జీవితాలను తగ్గించి తన సొంత ప్రయోజనాలకే వాడుకుంటున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ వర్కర్ల దగ్గర జీతాలు కట్ చేయడం సమంజసం కాదన్నారు. నర్స్ స్వర్ణలత కీ లక్షల రూపాయలు జీతాలు వస్తున్న ఆమె ఎన్ని సెలవులు పెట్టినా ఆమెని అడిగే నాధుడు లేడని ఈ హాస్పిటల్ లో నేను చెప్పిందే వినాలని ఎవరైనా నామీద కంప్లైంట్ చేస్తే మీ అందరి అంత చూస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. వర్కర్లను వర్కర్లుగా చూడకుండా బానిసలుగా చూస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ ఆరోగ్యశ్రీ సంబంధించిన వారికి ఓపి రాసి వారికి వారిని అందర్నీ టార్గెట్ చేస్తూ చేస్తున్నది స్వర్ణలత మీద కమిషనర్ కి కలెక్టర్ కి డీసీహెచ్ఎస్ కి సూపరిడెంట్ కి ఎన్ని సార్లు విన్నవించిన కూడా ఆమె ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు ఆమెపై తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోవారిలో మండల సమితి సభ్యులు గువ్వల మట్టయ్య ఎస్కే షమీం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

**చిన్న శంకరంపేట మే 26,( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

చిన్న శంకరంపేట్ పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ.. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై కూడా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును వారు పరిశీలించారు ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. స్టేషన్ రిసెప్షన్‌ను పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న రెమావతి ని ఆమె బాధ్యతల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా నిలుస్తూ, ఫిర్యాదులను సక్రమంగా రాయించడంలో సహకరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు సిఐలు సైదా, సందీప్ రెడ్డి, ఎస్సై శివానందం పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేయాలి : జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 26**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.
మంగళవారం పరిగి నియోజకవర్గంలోని సుల్తాన్ పూర్ లో వెంకట సాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను స్థానిక శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి , సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఎక్కువ మంది హమాలిలను ఏర్పాటు చేసుకొని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తక్షణమే స్వీకరించి, నాణ్యత ప్రమాణాల ప్రకారం మిల్లింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా మిలర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రంగం పల్లి వరి కొనుగోలు కేంద్రము ను పరిశీలించారు. ధాన్యం నిలువ ఉండకుండా ఎక్కువ మొత్తం లో వాహనాలను , హమాలిలను ఏర్పాటు చేసి మిల్లులకు వెంటనే తరలించాలని, ధాన్యం రవాణా, హమాలి, నిల్వ మరియు మిల్లింగ్ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరము పరిగి మండలం చిగురాల్ పల్లి ఎస్ ఎచ్ జి మహిళా సంఘం వర్క్ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను బలోపేతం చేసేందుకు మహిళా సంఘ భవనాలను ఏర్పాటు చేస్తుందనిఈ సందర్భంగా అన్నారు. హెల్త్ సెంటర్, మహిళా సంఘం వర్క్ షెడ్ నిర్మాణ పనులు జూన్ 30 వరకు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. తదనంతరము పరిగి నందు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. కేజీ బివి ( పి ఎం సి ) నస్కల్ నిర్మాణ పనులను పరిశీలించారు. మీకున్న లక్ష్యం మేరకు స్కూల్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, పంచాయతి రాజ్ ఉమేష్ కుమార్, పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరి, డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, పరిగి డిప్యూటీ తహసీల్దారు విజయేందర్,
సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# లేపాక్షి లో వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఆత్మీయ మిత్రులు

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**

ఆంధ్రప్రదేశ్ లో ని అనంతపూర్ జిల్లాలో మంగళవారము లేపాక్షి దేవాలయంలో ఉన్న వీరభద్ర స్వామిని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి పిఆర్టియు నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, చిన్ననాటి ఆత్మీయ మిత్రులతో కలిసి విహారయాత్రలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ ఉన్న పలు ఆలయాలను కూడా వారు సందర్శించారు. ఒకేసారి చిన్ననాటి ఆత్మీయ మిత్రులతో కలిసి విహర యాత్రలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉన్నది అని ఆయన అన్నారు.

# ఐకెపి వివోఏ నిరవధిక సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు

**మందమర్రి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట వివోఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మంగళవారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ వస్తే ప్రజల బతుకులు బాగుపడతాయని, రాష్ట్రాన్ని సాధిస్తే తెలంగాణ ప్రజల బతుకులు ఆగమవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం, ఇప్పుడున్న ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి గద్దె ఎక్కి ప్రజలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వస్తే అర నిమిషంలో అన్ని పనులు చేస్తామని, ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తమ కండ్లు తెరిచి ఇచ్చిన చిన్న చిన్న హామీలు నెరవేర్చాలని, ఐకేపీ వివోఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజవర్గం అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, పట్టణ నాయకులు ఐలేను రాజు, వివోఏ నాయకులు ఎ వనజ, వెంకటేష్, ఎం పావని, కామెర తుకారాం తదితరులు పాల్గొన్నారు.




# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్, శ్రీ సాయి మణికంఠ రైస్ మిల్ లను మండల తహశీల్దార్ పుష్పలతతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లా డుతూ, దాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము, ఇటిక్యాల లోని కొనుగోలు కేంద్రాన్ని మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతోపాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందు బాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని ఎసిసి ప్రాంతంలో గల హనుమాన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి, తాండూర్ (కోటపల్లి ఇంచార్జ్) తహశీల్దార్లు రఫతుల్లా, కృష్ణ, జ్యోత్స్న లతో కలిసి సందర్శించారు. ప్రభుత్వం రైతుల కొరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో 27, 28న టిడిపి వర్చువల్ మహానాడు

## టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ సంజయ్ కుమార్

**మందమర్రి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలను పురస్కరించుకొని మే 27, 28న పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో వర్చువల్ మహానాడు నిర్వహించడం జరుగుతుందని టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ సంజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో మహానాడు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి తెలుగుదేశం కార్యకర్త కార్యక్రమం విజయవంతానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పెద్దపెల్లి పార్లమెంట్ కు సంబంధించి నిర్వహించు టిడిపి వర్చువల్ మహానాడు ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ వర్చువల్ మహానాడుగా నిర్వహించి, విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దపల్లి సీనియర్ నాయకులు అక్కపాక తిరుపతి, పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్, నాయకులు సంధ్య, సత్యనారాయణ, సుగుణ, సామ కవిత రెడ్డి, రంగనాథ్, భాగ్య, రజిత, పరిపల్లి శ్రీనివాస్, రాజేష్ లు పాల్గొన్నారు.



# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లోని వరలక్ష్మి, సుముఖ గోదాములను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేపట్టి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతిని వేగవంతంగా చేపట్టాలని, రోజుకి కనీసం 40 నుంచి 50 లారీల వరకు ధాన్యం దిగుమతి చేయాలని తెలిపారు. ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను సమకూర్చడం జరిగిందని, ధాన్యం దిగుమతి త్వరితగతిన పూర్తి చేసి ఈ నెలాఖరులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భీమారం తహశీల్దార్ తో కలిసి మండలంలోని అర్కపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వం రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ ఇతర మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రంలో ఏర్పడిన హమాలీల సమస్యలు వెంటనే పరిష్కరించారు. ఈ నేపథ్యంలో రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి తాలు, తప్ప లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గండీడ్ ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) మే 26**

సబ్సిడీపై కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం గండీడ్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డితో కలిసి జీలుగా విత్తనాల పంపిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి,పుల్లారెడ్డి, అంచన్ పల్లి సర్పంచ్ చెన్నారెడ్డి, సుదర్శన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఆశిరెడ్డి, రమేష్ ,పులిందర్ రెడ్డి,వెంకన్న గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓలు వరలక్ష్మి,సమత,శివలీల, రైతులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

వరి ధాన్యం కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలలో పర్యటించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలించారు. దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్, రాధాకృష్ణ రైస్ మిల్, గోదాములను సందర్శించి లారీల ద్వారా తీసుకొచ్చిన ధాన్యం దిగుమతి పనులను పరిశీలించారు. ధాన్యం నిల్వ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం జన్నారం మండలంలోని సింగరాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మణికంఠ రైస్ మిల్, గోదాములో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సక్రమంగా నిల్వ చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు కలగకుండా రవాణా, దిగుమతి ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దండేపల్లి గ్రామపంచాయతీలో ఆర్‌సెటి (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు నిర్వహిస్తున్న మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డీపీఎం, ఏపీఎం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇస్లాంపూర్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై భారీ అవగాహన సదస్సు

## “పిల్లలను చదివించండి... బాల్య వివాహాలకు చెక్ పెట్టండి”

**ఇస్లాంపూర్, తూప్రాన్, మే 26. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం ఉమెన్స్ వింగ్ ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, మంగళవారం ఇస్లాంపూర్ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళా సంఘాలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడ పిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం చట్ట విరుద్ధమని, ప్రతి పిల్లవాడికి విద్య హక్కు అని పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ, ఏఎస్ఐలు మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని హెచ్చరించారు. ఎవరైనా చిన్నారులకు పెళ్లిళు జరిపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పిల్లలను బడి మాన్పించి పనులకు పంపించడం కూడా నేరమని తెలిపారు. షీ టీమ్స్ సభ్యులు మాట్లాడుతూ బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. “ఆడపిల్ల చదివితే కుటుంబం ఎదుగుతుంది... సమాజం అభివృద్ధి చెందుతుంది” అని పేర్కొన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ వసుమతి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలను బడి మాన్పించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొని బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# రైతులు అపోహలు, వదంతులు నమ్మవద్దు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు అసత్య ఆరోపణలతో కలిగించే అపోహలు, వదంతులను రైతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా అధికార యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో నిర్వ హిస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్య వేక్షించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత, కొనుగోళ్ళలో పూర్తిస్థాయి నిలిచి పోయిన పరిస్థితి లేదని, అవసరానికి అనుగుణంగా లారీలు, హమాలీలు, గోనె సంచులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో దాదాపు 1 లక్ష 50 వేల నుండి 1 లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుండగా, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 1 లక్ష 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను 10 నుండి 12 రోజులలో పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామని, గతంతో పోలిస్తే ఈసారి కొనుగోలు, రవాణా ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ, పౌరసరఫరాలు, ఎస్ డబ్ల్యూసి శాఖల అధికారులు నిరంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి జిల్లా అధికార యంత్రాంగం కట్టుబడి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రైతులను కోరారు.

# పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

**మందమర్రి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు 90 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 123 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం 15 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి కార్తీక్, సివిల్ మేనేజ్మెంట్ ట్రైనీ ఆర్ వీణ, ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.



# రాత్రి సమయంలో కూడా మొక్కజొన్న అన్‌లోడింగ్ కొనసాగేలా చర్యలు చేపట్టాలి

## -ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం,మే26(నేషనలిస్ట్ వాయిస్):**

రాత్రి సమయంలో కూడా మొక్కజొన్న అన్‌లోడింగ్ కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారు చిలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బంగారు చిలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు. అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమా లీలతో మాట్లాడిన కలెక్టర్ ఒక్క లారీ అన్‌లోడింగ్‌కు ఎంత సమయం పడుతోంది ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**మహిళా శక్తి భవన నిర్మాణ పనుల సకాలంలో పూర్తి చేయాలి..**

ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి నాణ్యత పూర్తి స్థితిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటివరకు పూర్తికాక పోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల ఆలస్యానికి గల కారణాలను వివరంగా నివేదించాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకున్న కాంట్రాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల వ్యయంతో మహిళా సాధికారతకు వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించిన కలెక్టర్ పనులు ఎప్పటిలోగా పూర్తి అవుతాయో అధికారులను ఆరాతీశారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సంఖ్యలో కార్మికులను నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవనంలోని ప్రతి బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలని స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ నైపుణ్యాభివృద్ధి ఉత్పత్తుల ప్రదర్శన మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.
ఈ పరిశీలనలో తాసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

## స్టాల్స్ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

## సింగరేణి ఏరియా యాజమాన్యం

**మందమర్రి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**

సింగరేణి ఆధ్వర్యంలో జూన్ 2న ఏరియాలో నిర్వహించు 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సింగరేణి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి ఏరియా యాజమాన్యం మంగళవారం ప్రకటనలో తెలిపింది. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వేడుకలను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఫుడ్ స్టాల్స్, ఇతర స్టాల్ నిర్వహించడం జరుగుతుందని, స్టాల్స్ ను నిర్వహించాలనుకుని ఆసక్తి కలవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని ఆసక్తి కలవారు మే 28 నుండి మే 30 వరకు ఏరియా జిఎం కార్యాలయంలో తమ పేరు, పెట్టబోయే స్టాల్ వివరాలను నమోదు చేసుకొని, టోకెన్ పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7013359316,8688150431లను సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నిరోధించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 26 (నేషనలిస్ట్ వాయిస్):**



విద్యార్థులు, యువతపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నిరోధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి భాస్కర్ తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాన్ని నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల తరలింపు పై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని, ఎక్కడైనా మత్తుపదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లా సరిహద్దులలో శాశ్వత చెక్ పోస్టులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్, విద్య, సంక్షేమ, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏటీఎంను ధ్వంసం చేసిన దొంగల ముఠా

## - మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఘటన...

**దేవరకద్ర మే 26 నేషనలిస్ట్ వాయిస్**


ఏటీఎం ను దొంగల ముఠా ధ్వంసం చేసిన సంఘటన మహబూబ్‌నగర్ నడిబొడ్డున మంగళవారంతెల్లవారుజామున కొందరు గుర్తుతెలియని దొంగల ముఠా ఎటిఎంను ధ్వంసం చేసింది.షాద్ నగర్ లో ఏటీఎం పగలగొట్టిన ముఠాపైనే పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున దొంగల ముఠా ఏటీఎంను ధ్వంసం చేసి నగదును దోచుకు వెళ్లారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను ధ్వంసం చేసే ఉద్దేశంతో ముందుగా సమీపంలో ఉన్న సీసీ కెమెరాలు, తదితరాలను దొంగలు ధ్వంసం చేశారు. అనంతరం ఏటీఎంను పగలగొట్టి అందులో ఉన్న నగదును దోచుకెళ్ళారు. ఉదయం విషయం బహిర్గతం కావడంతో సంబంధిత బ్యాంకు అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు.షాద్ నగర్ లో ఏటీఎంను పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన ముఠానేగా పోలీసుల అనుమానం!ఇటీవల షాద్ నగర్ లో ఏటీఎం ను పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన ముఠాయే ఈ పని చేసి ఉండవచ్చు అని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు క్లూస్ టీం సహకారంతో వివరాలు సేకరిస్తున్నారు. జిల్లా కేంద్రం నడిగడ్డన సంఘటన జరగడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# కోహ్లీ సరికొత్త రికార్డు..



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ ఖాతాలో మరో అద్భుతమైన మైలురాయి చేరింది. ఐపీఎల్ ప్రారంభమైన 2008 సీజన్ నుంచి ఆర్‌సీబీ జట్టుకు నమ్మకమైన పిల్లర్‌గా నిలిచిన కోహ్లీ, ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాడు. మే 26న ధర్మశాల వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఈ కీలక పోరులో బరిలోకి దిగడం ద్వారా, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ఆడిన దిగ్గజాల సరసన కోహ్లీ చోటు సంపాదించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రను తిరగేస్తే విరాట్ కోహ్లీ పేరిట లేని రికార్డు అంటూ లేదు. ఈ మెగా టోర్నీలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కోహ్లీనే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మొత్తం 9218 పరుగులు చేసి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. అంతేకాదు, ఐపీఎల్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు (76 హాఫ్ సెంచరీలు) చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిటే ఉంది. అతని తర్వాత డేవిడ్ వార్నర్ ఉండగా, ప్రస్తుతం ఆడుతున్న యాక్టివ్ ప్లేయర్లలో కేఎల్ రాహుల్ 51 హాఫ్ సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ గణాంకాలే ఐపీఎల్‌లో కోహ్లీ సృష్టించిన సామ్రాజ్యానికి అద్దం పడుతున్నాయి. తాజాగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌తో కలిపి విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో 18వ ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్ ఆడుతున్నాడు. దీనితో అతను శిఖర్ ధావన్, దినేష్ కార్తీక్, కీరన్ పొలార్డ్ వంటి దిగ్గజాల రికార్డును సమం చేశాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 28 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (24 మ్యాచ్‌లు), సురేష్ రైనా (24 మ్యాచ్‌లు), రోహిత్ శర్మ (23 మ్యాచ్‌లు), అంబటి రాయుడు (23 మ్యాచ్‌లు), రవీంద్ర జడేజా (23 మ్యాచ్‌లు), డ్వేన్ బ్రావో (19 మ్యాచ్‌లు) ఉన్నారు. ఇప్పుడు వారి వెనుకే విరాట్ కోహ్లీ కూడా చేరిపోయాడు. ఐపీఎల్ నాకౌట్ స్టేజ్‌లో విరాట్ కోహ్లీ ప్రదర్శనపై భిన్నమైన రికార్డులు ఉన్నాయి. ఆర్‌సీబీ తరఫున అతను ఇప్పటివరకు 4 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఫైనల్స్ లో కోహ్లీ 34.75 సగటుతో, 126.36 స్ట్రైక్ రేట్‌తో పర్వాలేదనిపించేలా రాణించాడు. అయితే ఎలిమినేటర్ మ్యాచ్‌ల విషయానికి వస్తే మాత్రం కోహ్లీ ట్రాక్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఆడిన 5 ఎలిమినేటర్ మ్యాచ్‌లలో అతను కేవలం 23.00 సగటు, 108.49 పేలవమైన స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ స్లో బ్యాటింగ్ కారణంగా గతంలో ఆర్‌సీబీ కొన్ని కీలక మ్యాచ్‌లలో ఓటమి పాలుకావాల్సి వచ్చింది. పాత రికార్డులు ఎలా ఉన్నప్పటికీ, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో మాత్రం విరాట్ కోహ్లీ వీరవిహారం చేస్తున్నాడు.

# ఫిల్ సాల్ట్ కమ్‌బ్యాక్ పై సస్పెన్స్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంగళవారం జరగబోయే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. గాయం కారణంగా లీగ్ దశలో చాలా మ్యాచ్‌లకు దూరమైన ఇంగ్లండ్ ఎక్స్‌ప్లోజివ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ అవైలబిలిటీపై ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ స్పందించాడు. వేలి గాయానికి లండన్ లో ట్రీట్‌మెంట్ చేయించుకుని ఇండియాకు తిరిగొచ్చిన సాల్ట్ ప్రస్తుతం ఫిట్‌గా ఉన్నాడని, ప్రాక్టీస్ సెషన్స్ లో పాల్గొంటున్నారని చెప్పాడు. అయితే తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదని, మ్యాచ్ టైమ్‌లోనే నిర్ణయం తీసుకుంటామని పాటిదార్ స్పష్టం చేశాడు. లీగ్ లో సాల్ట్ ప్లేస్ లో వచ్చిన జేకబ్ బెథెల్ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఓపెనర్‌గా వచ్చిన వెంకటేష్ అయ్యర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పై క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడి ఆకట్టుకున్నాడు. ప్రీ-మ్యాచ్ ప్రెస్ మీట్ లో రజత్ పాటిదార్ మాట్లాడుతూ, ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోనూ 200 ప్లస్ స్కోర్లు నమోదు అవుతుండటంతో బౌలర్లు మనుగడ సాగించడం చాలా కష్టంగా మారుతోందని అంగీకరించాడు. ఇప్పుడున్న రోజుల్లో 220 నుండి 250 పరుగుల స్కోర్లు కూడా సురక్షితం కాకపోవడం ఫాస్ట్ బౌలర్లకు పెద్ద ఆందోళనకరమైన విషయమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం పిచ్‌లు అన్నీ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు బౌండరీలు చిన్నగా ఉండటం, మంచు ప్రభావం చూపడం బౌలర్లకు పెద్ద సవాల్‌గా మారాయని చెప్పాడు. బౌలర్లు చిన్న తప్పు చేసినా బ్యాటర్లు సిక్సర్లుగా మారుస్తున్నారని, అయితే అందుబాటులో ఉన్న కండిషన్స్ లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడానికే తాము ట్రై చేస్తామని పేర్కొన్నాడు. పిచ్ ఎలా ఉండాలనేది తమ చేతుల్లో లేదన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుండి అహ్మదాబాద్‌కు మార్చడంపై రేగిన వివాదం గురించి అడిగిన ప్రశ్నకు పాటిదార్ చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. ఈ షిఫ్టింగ్ అనేది తన కంట్రోల్ లో లేని విషయమని , అహ్మదాబాద్ స్టేడియం ఒక చారిత్రాత్మక ప్రదేశమని, ఫైనల్ ఎక్కడ జరిగినా తమ పూర్తి ఫోకస్ కేవలం మ్యాచ్ గెలిచి ఫైనల్ కు చేరడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు. మితిమీరిన టికెట్ రిక్వెస్ట్‌లు, లోకల్ పొలిటికల్ కాంప్లికేషన్స్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సమస్యల కారణంగానే బీసీసీఐ టైటిల్ పోరును అహ్మదాబాద్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది.



# నేడు సన్‌రైజర్స్, రాజస్థాన్ మధ్య పోరు

ఇక తప్పులు చేయడానికి అస్సలు ఛాన్స్ లేదు. ఓడిపోతే లగేజ్ సర్దుకుని ఇంటికి వెళ్లడమే. ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత ఉత్కంఠభరితమైన ముగింపు దశకు చేరుకుంది. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఇప్పుడు ఎలిమినేటర్ పోరులో ముఖాముఖి తలపడేందుకు సిద్ధమయ్యాయి. లీగ్ పట్టికలో మూడో స్థానంలో నిలిచిన పాట్ కమిన్స్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్, నాలుగో స్థానాన్ని దక్కించుకున్న రియాన్ పరాగ్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ మధ్య ఈ హై-వోల్టేజ్ ఎలిమినేటర్ మ్యాచ్ నేటి రాత్రి జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫైయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఈ సీజన్ లీగ్ దశలో రాజస్థాన్‌పై సన్‌రైజర్స్ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ హైదరాబాద్ జట్టు విజయం సాధించడంతో మానసికంగా సన్‌రైజర్స్ బలంగా ఉంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ వంటి విధ్వంసకర బ్యాటర్లతో హైదరాబాద్ బ్యాటింగ్ లైన్ అప్ పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ ఫామ్‌లోకి రావడం రాజస్థాన్ రాయల్స్‌కు కలిసొచ్చే అంశం. అయితే, ముల్లన్‌పూర్ మైదానంలో రాజస్థాన్ జట్టుకు మంచి రికార్డు ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ విజయం సాధించడం విశేషం. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు వేదికైన మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ముల్లన్‌పూర్) బ్యాటింగ్‌కు స్వర్గధామంగా పేరుగాంచింది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన మ్యాచ్‌లలో బ్యాటర్లు పరుగుల వరద పారించారు.




# ఐపీఎల్ 2016 మ్యాజిక్ రిపీట్ అవుతుందా?

ఐపీఎల్ 2026 లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగిసి ప్లేఆఫ్స్ సమరానికి తెరలేవడంతో క్రికెట్ లవర్స్ ఫైనల్ పోరు కోసం మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచి ఎలిమినేటర్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంలో ప్రతి ఒక్కరికీ పదేళ్ల కిందట ఆరెంజ్ ఆర్మీ సృష్టించిన ఒక అద్భుతమైన రికార్డు గుర్తుకు వస్తోంది. ఐపీఎల్ చరిత్రలో ఎలిమినేటర్ నుంచి వచ్చి కప్ కొట్టిన ఏకైక జట్టుగా హైదరాబాద్‌కు ఒక ప్రత్యేకమైన రికార్డు ఉంది. అయితే ఆ సీజన్‌లో హైదరాబాద్ ఎవరితో గెలిచింది, అసలు ఆ ప్లేఆఫ్స్ లెక్కలు ఏంటి, ఎవరెవరిని ఓడించుకుంటూ వచ్చి ఛాంపియన్‌గా నిలిచింది . ఐపీఎల్ 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ తన అద్భుత కెప్టెన్సీతో ముందుండి నడిపించాడు. కేవలం కెప్టెన్‌గానే కాకుండా ఆ సీజన్‌లో బ్యాట్‌తోనూ రికార్డు స్థాయి పరుగులతో వార్నర్ చెలరేగిపోయాడు. ఆ ఏడాది లీగ్ దశ ముగిసేసరికి హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఫైనల్‌కు వెళ్లడానికి కేవలం ఒకే ఒక్క అవకాశం ఉండే అత్యంత కష్టమైన ఎలిమినేటర్ దారిలో సన్‌రైజర్స్ ప్రయాణం మొదలైంది. 2016 ప్లేఆఫ్స్‌లో భాగంగా హైదరాబాద్ జట్టు తన మొదటి మ్యాచ్‌ను దిల్లీ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఆడింది. ఈ చావో రేవో ఎలిమినేటర్ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. యువరాజ్ సింగ్ వేగంగా 44 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించాడు. ఆ తర్వాత లక్ష్య చేధనలో కోల్‌కతాను భువనేశ్వర్ కుమార్, హెన్రిక్స్‌ల బౌలింగ్‌తో కట్టడి చేసిన హైదరాబాద్ జట్టు, కేకేఆర్‌ను 140 పరుగులకే పరిమితం చేసింది. 22 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి క్వాలిఫైయర్-2లోకి అడుగు పెట్టింది. కోల్‌కతాను ఓడించిన జోష్‌లో ఉన్న హైదరాబాద్‌కు క్వాలిఫైయర్-2లో సురేష్ రైనా నేతృత్వంలోని గుజరాత్ లయన్స్ జట్టు ఎదురైంది. దిల్లీలోనే జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ లయన్స్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 162 పరుగులు చేసింది. ఆ తర్వాత 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ జట్టు ఒక దశలో 117 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి తీవ్రమైన ఒత్తిడిలో పడింది. కానీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఒంటి పోరాటం చేస్తూ 58 బంతుల్లోనే 93 పరుగులు చేసి, మరో 4 బంతులు మిగిలి ఉండగానే జట్టును గెలిపించి ఫైనల్ బెర్త్ ఖరారు చేశాడు. ఇక 2016 మే 29న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన ఫైనల్ మ్యాచ్ ఐపీఎల్ చరిత్రలోనే ఒక క్లాసిక్‌గా నిలిచిపోయింది. విరాట్ కోహ్లీ భీకరమైన ఫామ్‌లో ఉన్న ఆర్సీబీని వారి సొంత మైదానంలో ఢీకొట్టడం అంటే అప్పట్లో మామూలు విషయం కాదు. ఈ హైవోల్టేజ్ ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు డేవిడ్ వార్నర్, బెన్ కటింగ్‌ల మెరుపులతో ఏకంగా 208 పరుగుల భారీ స్కోరు సాధించింది.



# అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఊహించని పరిణామం!?

భారత క్రికెట్ జట్టు యువ పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జరిగిన ఒక ఊహించని పరిణామం ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అభిమానులను అలరించే ఈ స్పీడ్‌స్టర్, తాజాగా తన ఖాతా నుంచి ఏకంగా 200కు పైగా పోస్టులను తొలగించి అందరికీ పెద్ద షాక్ ఇచ్చాడు. క్రికెట్ ప్రపంచంలో అర్ష్‌దీప్ సింగ్ ఆటతీరుతో పాటు ఆయన చేసే వినోదాత్మక వీడియోలకు, రీల్స్‌కు విపరీతమైన ఆదరణ ఉంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా తోటి ఆటగాళ్లతో కలిసి సరదాగా వీడియోలు చేస్తూ అభిమానులతో పంచుకోవడం ఆయనకు అలవాటు. అయితే, తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ పేజీని పూర్తిగా ప్రక్షాళన చేశాడు. ప్రస్తుతం ఆయన ఖాతాలో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. అందులోనూ ఎక్కువ భాగం వివిధ వ్యాపార ప్రకటనలకు సంబంధించినవే కావడం గమనార్హం.




# పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్ బై..?

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం విచిత్రంగా ముగిసింది. తిరుగులేని ఆధిపత్యంతో ఆరంభంలో వరుసగా 7 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి సరికొత్త చరిత్రను లిఖించిన పంజాబ్.. ఆ తర్వాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో ఓడి ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై అద్వితీయమైన విజయాన్ని అందుకున్నా.. ప్లేఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. పంజాబ్ ఆశలను ముంబై ఇండియన్స్ చిదిమేసింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ముంబై ఓడిపోవడంతో పంజాబ్ ఇంటిబాట పట్టింది. అయితే ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్‌బై చెబుతాడనే ప్రచారం జోరు అందుకుంది. ఈ సీజన్‌ను ఉద్దేశించి అయ్యర్ చేసిన ట్వీట్ ఈ ప్రచారానికి బలం చేకూర్చుతుంది. ఈ సీజన్‌లో అయ్యర్ అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. కానీ ఆశించిన ఫలితాన్నిఅందించలేకపోయాడు. మూడు రోజుల తర్వాత పంజాబ్ నిష్క్రమణపై శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.'ప్రతీ పరుగు.. ప్రతీ క్షణం.. ప్రతీ పోరాట.. ఈ అధ్యాయం కృతజ్ఞతతో ముగిసింది. ఆకలి, కసితో తదుపరి అధ్యాయం మొదలవుతుంది.' శ్రేయస్ అయ్యర్ ట్వీట్ చేశాడు. అధ్యాయం ముగిసిందని పేర్కొనడంతో పంజాబ్‌కు వీడ్కోలు పలుకుతున్నాడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అలాంటిది ఏం లేదని, తదుపరి సీజన్‌కు రెట్టించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో తిరిగి వస్తామని అయ్యర్ చెప్పకనే చెప్పాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చెన్నై లవ్‌స్టోరీ నుంచి నిను వదలనే ..సెకండ్ సింగిల్ విడుదల

నిమిషమైనా నిను వదలనే.. అంటూ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ క్రియేట్ చేశారు మణిశర్మ. కిరణ్ అబ్బవరం ప్రధానపాత్రలో రవి నంబూరి దర్శకత్వంలో రానున్న చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ సింగిల్‌ను టీమ్ విడుదల చేసింది. 'నను నేను వదిలినా.. నిను వదలనే..' అంటూ సాగే లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. జావెద్ అలీ తన గాత్రంతో మరోస్థాయికి తీసుకెళ్లారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్న ఈ పాటను తీర్చిదిద్దారు. తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారని ప్రశ్నించగా, శ్రీ గౌరి ప్రియ సమాధానం ఇస్తూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైంది. నిజంగా చెప్పాలంటే మా అమ్మ నన్ను వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను' అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. మూడేళ్ల క్రితం శ్రీ గౌరి ప్రియ తల్లి వసుంధర క్యాన్సర్ కారణంగా మరణించారు. తల్లితో తనకు చాలా ఆత్మీయ అనుబంధం ఉండేదని గౌరి ప్రియ పలు సందర్భాల్లో వెల్లడించింది. ఆమెను కేవలం తల్లిగానే కాకుండా ఒక మంచి స్నేహితురాలిగా భావించేదని చెప్పింది. తల్లి మరణంతో కొంతకాలం తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె, ఆ తర్వాత మళ్లీ తన కెరీర్‌పై దృష్టి పెట్టింది. హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు అందిస్తున్నారు.






# బుచ్చిబాబు కోసం పెద్దిలో నటించా: దివ్యేందు

'పెద్ది' డైరెక్టర్ బుచ్చిబాబుపై ప్రశంసలు కురిపించారు బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ. ఆయన కోసమైనా 'పెద్ది' చేయాలని అనుకున్నట్లు చెప్పారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. ఇందులో దివ్యేందు శర్మ కీలక పాత్రలో నటించారు. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచారంలో భాగంగా దివ్యేందు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ సినిమా అంగీకరించడానికి కారణం వెల్లడించారు. తాను ఉత్తరాఖండ్‌లో షూటింగ్‌లో ఉన్నప్పుడు ఈ చిత్ర బృందం నుంచి ఫోన్ వచ్చింది. వీలున్నప్పుడు వస్తాను అని చెప్పా. తర్వాత 'మిమ్మల్ని కలవాలి' అని బుచ్చిబాబు చాలా మెసేజ్‌లు పెట్టారు. దీంతో నేను ఆ షూట్ మధ్యలోనే ఆపేసి ఎంతోసేపు ప్రయాణించి చాలా కష్టపడి అక్కడినుంచి ఇక్కడికి వచ్చాను. బుచ్చిబాబును చూసి ఆశ్చర్యపోయాను. ఎంతో ప్రేమతో వ్యవహరించారు. కళకు ఎంత గౌరవం ఇస్తారో చూశాను. నా పాత్రను వివరించేటప్పుడే నిర్ణయించుకున్నా. ఈ సినిమా ఎలా ఉన్నా బుచ్చిబాబు కోసం చేయాలి అని. వెంటనే ఓకే చేశా. ఆయన నన్ను అంత ప్రభావితం చేశారు' అని దివ్యేందు తెలిపారు. ఇక పెద్ది కథ గురించి మాట్లాడుతూ..'స్టోరీ చూసి షాక్ అయ్యాను. ఎంత గొప్పగా రాశారో అనుకున్నా. ఎన్నో ట్విస్ట్‌లు, గొప్ప గొప్ప పాత్రలు ఉన్నాయి. గుర్తింపు కోసం ఎంత యుద్ధమైనా చేయొచ్చని ఈ సినిమా చూశాక అర్థం అవుతుంది. 'పెద్ది' తన గుర్తింపు కోసం ఎంతో పోరాడతాడు. ఆ అంశం నాకు చాలా నచ్చిందని చెప్పారు.




## విశ్వంభర విడుదల తేదీపై అస్పష్టత మెగా ఫ్యాన్స్‌లో గందరగోళం

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. మెగాస్టార్ అభిమానులను ఎక్కువగా కలవరపెడుతున్న విషయం మాత్రం 'విశ్వంభర' మూవీ గురించే. ఎందుకంటే ఈ ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే ప్రారంభమై, షూటింగ్ కూడా పూర్తయిన దశకు చేరుకున్నప్పటికీ.. ఇప్పటివరకు విడుదల తేదీపై స్పష్టత రాకపోవడం అభిమానుల్లో అనుమానాలు పెంచుతోంది. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న 'విశ్వంభర' మెగాస్టార్ కెరీర్‌లో అత్యంత భారీ ఫాంటసీ చిత్రాల్లో ఒకటిగా రూపొందుతోంది. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాండియర్ సెట్స్, భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, సినిమా రిలీజ్ విషయంలో మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. మొదట ఈ సినిమాను సమ్మర్ రిలీజ్‌గా తీసుకురానున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఆ ప్లాన్ అమలు అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. సినిమా నుంచి పెద్దగా అప్‌డేట్లు కూడా లేకపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'విశ్వంభర' ఆలస్యానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని టాక్ వినిపిస్తోంది. ఫాంటసీ జానర్ కావడంతో సినిమాకు భారీ స్థాయిలో అవసరం పడుతోంది. ముఖ్యంగా ఫాంటసీ జానర్‌లో వస్తున్న 'విశ్వంభర' పై మొదటి నుంచే ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కానీ వరుసగా కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతుండటం, 'విశ్వంభర'పై మాత్రం నిశ్శబ్దం కొనసాగడం ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి పెంచుతోంది.

# ఎపిక్ నుంచి ప్రియసఖి సాంగ్ విడుదల

'జీవితాన్ని మార్చేశావే బుజ్జి నెమలి.. స్వర్గంలోతు చూపించావే పూల కడలి' అంటూ వైష్ణవీ చైతన్యపై పొగడ్తలు కురిపిస్తున్నారు హీరో ఆనంద్ దేవరకొండ. వీరిద్దరూ ప్రధానపాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'ఎపిక్– ఫస్ట్ సెమిస్టర్'. మిడిల్‌క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా నుంచి 'ప్రియసఖి..' అంటూ సాగే పాటను టీమ్ విడుదల చేసింది. సురేశ్ బానిశెట్టి లిరిక్స్ రాయగా.. కేఎస్ హరిశంకర్ ఆలపించారు.




## చాముండేశ్వరి ఆలయం సందర్శించిన రణ్‌వీర్

ఓ అవార్డుల వేడుకలో బాలీవుడ్ రణ్‌వీర్ సింగ్ 'కాంతార'లోని పంజుర్లి హావభా వాలను ప్రదర్శించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇప్పటికే పశ్చాతాపం వ్యక్తం చేసిన ఆయన.. తాజాగా మైసూరులోని చాముండేశ్వరి దేవి ఆలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. అనం తరం అక్కడ పూజలు నిర్వహించారు. 'డాన్ 3' విషయంలో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎ ం ఎ ÷ – లా ం ు వా న్ ' (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) తనపై బ్యాన్ విధించిన మరుసటి రోజు రణ్‌వీర్ ఈ ఆలయాన్ని సందర్శించడం గమనార్హం.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656